సామాన్యుడి ఆయుధం

# ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 308 పేజీలు: 6 బుధవారం 26 -3-2025 వెల: 5/రూ -



**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606




# విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం

## ఏప్రిల్ తొలి వారంలో మెగా డీఎస్సీ

- ఉద్యోగులకు గత ప్రభుత్వ బకాయి రూ.7,230 కోట్లు చెల్లించాం
- ప్రతి అధికారీ బాధ్యతగా, గౌరవభావంతో పథకాలు అందించాలి
- వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్..15% వృద్ధితోనే స్వర్ణాంధ్ర-2047
- తాగునీటి సమస్య తలెత్తరాదు.. 20 వేల కి.మీ. గుంతల పూడ్చివేత
- గంజాయి, రౌడీయిజం కట్టడికి ఎస్పీలతో సమన్వయం
- కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం

అమరావతి:ధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలోపెట్టి, పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తొమ్మిది నెలలుగా మంచి పాలన అందిస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల అవుతుందని తెలిపారు. మంగళవారం సచివాలయంలో జరిగిన మూడో విడత కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. "గత ప్రభుత్వం విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లింది. జరిగిన నష్టాన్ని అధిగమించి రాష్ట్రం అభివృద్ధి చెందేలా, ప్రజలకు సంక్షేమం అందించేలా చిత్తశుద్ధితో పనిచేయండి." అని కలెక్టర్లకు ఆయన సూచించారు. రాబోయే రోజుల్లో ప్రజల కోసం, జిల్లా కోసం ఏం చేయాలనేది

- మిగతా 2వ పేజీలో

## కేబినెట్ విస్తరణ..

# మూడున ముహూర్తం!




- అదేరోజు మంత్రుల శాఖల్లో మార్పులు
- అసెంబ్లీ లాబీల్లో హాట్‌టాపిక్‌గా మంత్రివర్గ విస్తరణ
- ఢిల్లీ భేటీపై డిప్యూటీ సీఎం భట్టిని ఆరా తీసిన ఎమ్మెల్యేలు
- రాజగోపాల్‌రెడ్డి, వివేక్, శ్రీహరిలకు అభినందనలు
- ప్రస్తుత మంత్రుల్లో ఒకరిద్దరికి ఉద్వాసన పైనా చర్చ
- డిప్యూటీ స్పీకర్ రేసులో బాలూ నాయక్‌తో పాటు ఎన్.పద్మావతిరెడ్డి?

హైదరాబాద్: రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ వచ్చే నెల 3న జరగనున్నట్టు సమాచారం. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్టానం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చినట్టు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణతో పాటు అదేరోజు మంత్రుల శాఖల్లో మార్పులు కూడా జరగనున్నాయని, ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు సమాచారం అందినట్లు పార్టీవర్గాలు వెల్లడించాయి. సోమవారం ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ అధిష్టానం, రాష్ట్ర పెద్దల భేటీ అనంతరం రాష్ట్ర పార్టీలో మంత్రివర్గ విస్తరణ అంశం హాట్‌టాపిక్‌గా మారింది. ఎవరెవరికి మంత్రి పదవులు వచ్చే అవకాశాలున్నాయి.. ఎవరి శాఖల్లో మార్పులు జరగొచ్చు.. ప్రస్తుత మంత్రుల్లో ఎవరినైనా తప్పిస్తారా? అనే అంశాలపై మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా నేతల్లో

2లో

## కేటీఆర్.. మీరు సీఎం అవుతారు

అప్పటివరకు ప్రతిపక్షంలో ఉండండి

తెలంగాణ ఏర్పాటులో మీ పాత్ర ఉంది

కానీ.. కాంగ్రెస్, సోనియాదే ఎక్కువ పాత్ర

అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

2లో



## ప్రపంచ దృష్టిని ఆకర్షించేందుకే అందాల పోటీ

పర్యాటక రంగం ద్వారా పెద్దఎత్తున ఉపాధి: మంత్రి జూపల్లి

హైదరాబాద్: అందాల పోటీ ద్వారా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేస్తామని, ఇందులో తప్పేముందని ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. చాలా దేశాలకు తెలంగాణ అంటే తెలియదని, అందుకే హైదరాబాద్‌లో ఈ పోటీ


2లో



## 'టీడీపీ అధికారంలో ఉంటే రైతన్నకు కష్టాలే'

విశాఖ: టీడీపీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా రైతన్నకు కష్టాలే. వ్యవసాయం అంటే దండగన్న చంద్రబాబు రైతన్నను ఆదుకోకుండా వారిపై పగబడుతున్నారని కూటమి ప్రభుత్వంపై మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు కూటమి ప్రభుత్వంలో రైతన్నల దుస్థితిపై బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. టీడీపీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా రైతులకు ఇబ్బందులు తప్పవు. ప్రభుత్వం అయినా రైతుల కష్టాలను తీర్చేలా ఉంటే బాగున్ను..అది రాష్ట్రంలో లేదు.. టీడీపీ ప్రభుత్వం వస్తే ప్రకృతి కూడా రైతులకు అనుకూలంగా ఉండదు.

# మద్యం స్కాంపై సమగ్ర దర్యాప్తు!



2లో

**టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలుకు అమిత్ షా హామీ**

**లోక్‌సభలో లావు చేసిన ఆరోపణలపై కేంద్ర హోం మంత్రి దృష్టి**

**ఆయనను తన కార్యాలయానికి పిలిపించుకొని ఆరా**


**హోం మంత్రికి కీలక పత్రాలను అందజేసిన శ్రీకృష్ణదేవరాయలు**

**ఏపీతో పోలిస్తే ఢిల్లీ మద్యం స్కాం నీటి బొట్టంతేనని వెల్లడి**


న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణానికి ఎన్నో రెట్లు అధికంగా గత జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీలో అక్రమ మద్యం వ్యాపారం జరిగిందని టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు సోమవారం లోక్‌సభలో చేసిన తీవ్ర ఆరోపణలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృష్టి సారించారు. మంగళవారం పార్లమెంటు సమావేశాల మధ్యలోనే ఆయన్ను ప్రత్యేకంగా తన కార్యాలయానికి పిలిపించుకొని వివరాలు తెలుసుకున్నారు. ఏపీ కుంభకోణంతో పోల్చితే ఢిల్లీ కుంభకోణం నీటి బొట్టంతేనని ఈ సందర్భంగా లావు ఆయనకు వివరించారు. సంబంధిత కీలక పత్రాలను అందజేశారు. రూ.90వేల కోట్ల మద్యం వ్యాపారంలో రూ.18 వేల కోట్లు దుర్వినియోగమయ్యాయని, అవికాకుండా మరో రూ.4 వేల కోట్లు

## బంగ్లాదేశ్‌లో త్వరలో సైనిక పాలన!

- మహమ్మద్ యూనస్‌పై తిరుగుబాటు జరిగే అవకాశం
- స్థానిక మీడియాలో వరుసగా కథనాలు
- అలాంటిదేమీ లేదని ఖండించిన బంగ్లా సైన్యం



2లో



# న్యాయ నియామకాలపై ఏంచేద్దాం!

అఖిలపక్ష భేటీలో రాజ్యసభ చైర్మన్

ముందు మీ ప్రతిపాదనలు చెప్పండి

ఆ తర్వాతే మేం చెప్తాం: విపక్షాలు

మళ్లీ ఎన్‌జేఏసీపై కేంద్రం దృష్టి?

జస్టిస్ వర్మ ఇంటికి త్రిసభ్య కమిటీ

న్యూఢిల్లీ, జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ప్రాంగణంలో నోట్ల కట్టల వ్యవహారం నేపథ్యంలో.. రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ మంగళవారం తన చాంబర్‌లో అఖిలపక్ష భేటీ జరిపారు. న్యాయ నియామకాల అంశంపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు ఆయన ఈ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత మాట్లాడిన ధన్‌ఖడ్.. జాతీయ న్యాయ నియామకాల కమిషన్ (ఎన్‌జేఏసీ) బిల్లును

ప్రజల అస్త్రం
బుధవారం
26 -3-2025

# విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం

(మొదటి పేజీ తరువాయి)

కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలని నిర్దేశించారు. "ప్రజలపై మీ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. మీ పనితీరుతో వచ్చే ఫలితాలు వారిపై శాశ్వత ముద్ర వేస్తాయి." అని కలెక్టర్లను ఉద్దేశించి సీఎం అన్నారు. 26 జిల్లాల కలెక్టర్ల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని తెలిపారు. అన్నిశాఖల తీరుతెన్నులను ఈ సదస్సు తొలిరోజు ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే..

"సంక్షేమ ఫలాలు సక్రమంగా ప్రజలకు అందాలి. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమమూ చివరిస్థాయి వరకు చేరాలి. ప్రతి అధికారీ బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజలే ఫస్ట్ విధానంతో ముందుకెళ్లాలి. మీరు చేసే ప్రతిపనినీ సమీక్షిస్తున్నాం. పౌరులకు అందించే 22 సేవల పై అభిప్రాయాలు తీసుకుంటున్నాం. ఈ ప్రభుత్వం మా కోసమే పని చేస్తోందన్న నమ్మకం "16,347 టీచర్ పోస్టుల భర్తీ ఫైలుపైనే మొదటి సంతకం చేశాం. ఏప్రిల్ మొదటి వారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం. పగడ్బందీగా నిర్వహించాలి. పాఠశాలలు ప్రారంభించే సమయానికి నియామకాలు పూర్తవ్వాలి. గతంలో రాష్ట్రంలో 1.5 లక్షల టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది. స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్‌లో 10 సూత్రాలు రూపొందించాం. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయం వరకు ప్రణాళికలు ఉండాల్సిందే. ప్రజలు సంతోషంగా ఉండాలంటే సంక్షేమ కార్యక్రమాల అమలు తప్పనిసరి. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలంటే తగినంత



ఆదాయం రావాలి. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తే స్థిరంగా కొనసాగవు. గత ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేసింది. ఈ అప్పులు తీర్చాలి, వడ్డీలు కట్టాలి. రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చడానికి ఏర్పాటుచేసిన 204 అన్నా క్యాంటీన్లను కలెక్టర్లు సందర్శించాలి. పోలవరాన్ని కేంద్ర సహకారంతో గాడినపెట్టాం. 2027 నాటికి పూర్తిచేస్తాం. రాజధాని అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్. ప్రపంచలోనే బెస్ట్‌మోడల్‌గా అభివృద్ధి చేస్తున్నాం. నక్కపల్లి స్టీల్‌ప్లాంట్ నిర్మాణంలోనూ ఈ తరహా మోడల్స్ చేపట్టాలి. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేయడం అమరావతితో ప్రారంభమైంది. రూ.861 కోట్లతో 20,000 కిలోమీటర్ల మేర గుంతలు పూడ్చివేస్తున్నాం. 95 శాతం పనులు పూర్తయ్యాయి. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుచేసుకునే వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తాయి. రాష్ట్రంలో 20 లక్షల సోలార్ రూఫ్‌టాపల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతి అసెంబ్లీ నియోకవర్గంలోనూ పదివేల రూఫ్‌టాప్ సోలార్ ప్యానళ్లు ఏర్పాటుచేయాలి. విద్యావ్యవస్థను ప్రక్షాళన చేశాం. రూ.4,000 కోట్లతో 40వేల పనులను పల్లె పండగ కింద ప్రారంభించాం. మే నెలలో తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15,000 అందిస్తాం. పీ4లో భాగంగా అట్టడుగున ఉన్న పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయనున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకొచ్చేందుకు వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే నినాదాన్ని ముందుకు తీసుకొచ్చాం. "ఈ వేసవి కాలంలో వడదెబ్బ తగిలి ఎవరూ ప్రాణాలు కోల్పోకూడదు. ఎక్కడా తాగునీరు లేదనే మాట రాకూడదు. వేసవి పూర్తయ్యే వరకు జిల్లాల్లో తాత్కాలిక కాల్‌సెంటర్లు ఏర్పాటు చేయాలి. మంచినీటి సమస్య ఎక్కడ తలెత్తినా రియల్‌టైంలో పర్యవేక్షించి పరిష్కరించాలి. చలివేంద్రాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలి. అవసరమైన చోట ఓఆర్ఎస్ ప్యాకెట్లను, మజ్జిగ ప్యాకెట్లను సరఫరా చేయాలి. రాష్ట్రంలోని అన్ని చెక్‌డ్యామ్‌లకు మరమ్మతులు పూర్తి చేసుకోవాలి.

# కేటీఆర్.. మీరు సీఎం అవుతారు

హైదరాబాద్: 'కేటీఆర్.. మీరు భవిష్యత్తులో ముఖ్యమంత్రి అవుతారు. రాష్ట్రంలో మరోసారి మేము అధికారంలోకి వస్తాం. అప్పటివరకు మీరు ప్రతిపక్ష పాత్ర పోషించండి. మీకు గతంలో రెండు పర్యాయాలు అధికారం ఇచ్చారు. మాకు కూడా ప్రజలు రెండు పర్యాయాలు అధికారం ఇస్తారు'అని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ ఏర్పాటులో బీఆర్ఎస్ పాత్ర ఉందని.. అయితే, ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీ మరింత పెద్ద పాత్ర పోషించారని చెప్పారు. అందుకే తమకు కూడా ప్రజలు రెండు పర్యాయాలు అధికారం ఇస్తారని పే ర్కొన్నారు. శాసనసభలో మంగళవారం రహదారులు, భవ నాల శాఖ పద్దుపై చర్చకు ఆయన సమాధానమిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మధ్యలోనే వదిలేసిన పనులను తాము ఇప్పుడు చక్కబెడుతున్నామని వెంకట్‌రెడ్డి తెలిపారు. 'మీరు కొన్ని మంచి పనులు చేశారు. కొన్ని తప్పులు చేశారు. కొన్ని ప్రారంభించి వదిలేశారు. అవన్నీ మేము సరిదిద్దుకుంటూ వెళ్తున్నాం. జూన్ 2న సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభిస్తాం. అల్వాల్‌లో కూడా డిఫెన్స్ నుంచి భూమి తీసుకుని అక్కడ నిర్మాణం ప్రారంభిస్తున్నాం. ఎల్‌బీ నగర్‌లో నిర్మించే టిమ్స్‌ను 24 అంతస్తుల నుంచి 14 అంతస్తులకు కుదించి వేగంగా పనులు కొనసాగుతున్నాయి. మీరు సచివాలయాన్ని అద్భుతంగా కట్టారు. అంచనా కంటే రూ.500 కోట్లు అదనంగా ఖర్చు చేశారు. ఇప్పుడు వేలకోట్ల రూపాయల బిల్లులు చెల్లించాల్సి ఉంది'అని తెలిపారు.

**మీరు ఫామ్‌హౌస్‌కు.. మేము ఢిల్లీకి**

'మీ అధిష్ఠానం ఫామ్‌హౌస్‌లో ఉంటే.. మా పార్టీ అధిష్ఠానం ఢిల్లీలో ఉంది. అందుకే మేము ఢిల్లీకి వెళ్తున్నాం. సీఎం ఢిల్లీకి వెళ్లినప్పుడల్లా మీరు విమర్శించడం మంచిది కాదు'అని మంత్రి వెంకట్‌రెడ్డి అన్నారు. కాగా, పనులు చేసిన తరువాత బిల్లులు చెల్లించడం ప్రభుత్వాల బాధ్యత అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. వికారాబాద్-తాండూరు-జహీరాబాద్ రహదారిని జాతీయ రహదారిగా మార్చాలని కోరారు. సంగెం బ్రిడ్జిని మంజూరు చేయాలని భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి కోరారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి, మహబూబాబాద్ రామచంద్రునాయక్ కూడా మాట్లాడారు. మన్నెగూడ-అప్పా జంక్షన్ పనులు వెంటనే ప్రారంభించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సూచించారు.

# న్యాయ నియామకాలపై ఏంచేద్దాం!

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తపరిచినట్లు సమాచారం. ఎన్‌జేఏసీ బిల్లు కొట్టివేతను అప్పట్నుంచీ ఆయన పలుమార్లు బాహాటంగానే వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. తాజా పరిణామాల నేపథ్యంలో ఈ అంశంపై ఎలా ముందుకు వెళ్లాలో సూచించాలని అఖిలపక్ష భేటీకి హాజరైన నేతలను కోరినట్లు తెలిసింది. అయితే, న్యాయనియామకాలపై ప్రభుత్వం తన ప్రతిపాదనలను స్పష్టంగా తెలియజేయాలని.. అప్పుడే తమ వైఖరిని తెలియజేస్తామని ప్రతిపక్షాలు తెలిపాయి. న్యాయవ్యవస్థలో నియామకాలు లోపభూయిష్టంగా ఉన్నాయన్న విషయంలో తమకు సందేహం లేదని కాంగ్రెసతో సహా పలు పార్టీల నేతలు అభిప్రాయపడ్డారు. గతంలో మాదిరి జాతీయ న్యాయనియామకాల కమిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేస్తే ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్యలేమిటో (రోడ్ మ్యాప్) కూడా చెప్పాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతానికైతే న్యాయ నియామకాలు పారదర్శకంగా జరగడం లేదని, ఇందుకు ప్రత్యామ్నాయం అవసరమని కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఉన్నత న్యాయవ్యవస్థలో అన్ని వర్గాలకూ ప్రాతినిధ్యం లభించడం లేదని, రిజర్వేషన్ పద్ధతే లేదని ఆయన అన్నారు. ప్రత్యామ్నాయ వ్యవస్థపై ప్రభుత్వం ప్రతిపాదనలతో ముందుకు వచ్చినప్పుడే తాము తమ అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పగలమని ఆయన అన్నారు. అదే సమయంలో న్యాయవ్యవస్థకు ఉన్న స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడాలని ఆయన అభిప్రాయపడ్డారు. తృణమూల్ కాంగ్రెస్ నేత సుఖేందు శేఖర్ రాయ్ కూడా.. ఎన్‌జేఏసీ వంటి యంత్రాంగంపై ప్రభుత్వ వైఖరి చెప్పినప్పుడే తాము స్పందిస్తామని స్పష్టం చేశారు. ఇక.. న్యాయనియామకాల విషయంపై ఎన్డీఏ సహచరులతో చర్చించి తాము ఒక నిర్ణయానికి వస్తామని సభా పక్ష నేత, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా చెప్పారు. ఈలోపు ఆయా పార్టీలు తమ నాయకత్వంతో చర్చించి స్పష్టతకు రావాలని ఆయన సూచించారు. మరోవైపు.. ఎలాంటి ఏకాభిప్రాయమూ లేకుండానే ఈ భేటీ ముగిసిందని శివసేన (ఉద్ధవ్‌ఠాక్రే వర్గం) ఎంపీ ప్రియాంక చతుర్వేది తెలిపారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె.. బహుశా వచ్చేవారం సభలో ఈ అంశం చర్చకు వచ్చే అవకాశం ఉందన్నారు. రాజ్యసభ చైర్మన్ ఈ అంశంపై ఫ్లోర్ లీడర్లతో విడివిడిగా సమావేశమై చర్చిస్తారని తెలిపారు. కాగా.. ఈ అంశంపై సభలో చర్చించాలి తప్ప, చాంబర్‌లో కాదని.. సమస్యలపై చర్చకు ఒక పద్ధతి ఉందని.. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అఖిలపక్ష భేటీలో వ్యాఖ్యానించినట్టు సమాచారం. 'ఓటర్ ఐడీ కార్డులపై చర్చకు ఏఐటీసీ ఒక నోటీసు ఇచ్చింది. అది 10 రోజులుగా జాబితాలో చేరలేదు. మేం చాలా ఓపిక పడుతున్నాం. కానీ, ఈ ప్రభుత్వం పార్లమెంటును అవమానిస్తోంది. ఇలాంటి అంశాలన్నింటినీ సభలో చర్చించాలి తప్ప వేరేచోట కాదు" అని ఒక నేత ఘాటుగా వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అఖిల పక్ష భేటీకి ముందు.. జస్టిస్ వర్మ ఇంటి ప్రాంగణంలో నోట్ల కట్టల ఉదంతంపై చర్చకు రాజ్యసభ సభ్యుడు, ఐఏయూఎంఎల్ నేత హరీస్ బీరన్ 267 నిబంధన కింద సభలో ఇచ్చిన నోటీసును జగ్‌దీప్ ధన్‌ఖడ్ తిరస్కరించారు. జరిగిన ఉదంతం తనకు ఆందోళన కలిగించిందని.. న్యాయవ్యవస్థలో ఉన్న లొసుగులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుని ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదని ఆయన పేర్కొన్నారు. న్యాయనియమకాల విషయంలో ప్రక్షాళనకు రూపొందించిన ఎన్‌జేఏసీ చట్టాన్ని కోర్టు కొట్టివేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఆ చరిత్రాత్మక చట్టానికి అసాధారణ రీతిలో ఏకాభిప్రాయం లభించిందని.. అదే అమలులోకి వస్తే పరిస్థితులు వేరేగా ఉండేవని ఆయన వ్యాఖ్యానించారు.

# బంగ్లాదేశ్‌లో త్వరలో సైనిక పాలన!

ఢాకా: బంగ్లాదేశ్‌లో త్వరలో సైనిక పాలన అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నట్లు స్థానిక మీడియా వెల్లడించడం సంచలనాత్మకంగా మారింది. తాత్కాలిక ప్రభుత్వాధినేత, నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్‌పై తిరుగుబాటుకు సైన్యం సిద్ధమవుతున్నట్లు మీడియా పేర్కొంది. గతేడాది అక్టోబర్‌లో ప్రధానమంత్రి పదవి నుంచి షేక్ హసీనా వైదొలిగిన తర్వాత మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా బాధ్యతలు చేపట్టారు. ఆయన పనితీరు పట్ల ప్రజలతోపాటు సైన్యం అసంతృప్తిగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో యూనస్‌పై తిరుగుబాటు జరిగే అవకాశం కచ్చితంగా ఉన్నట్లు మీడియా స్పష్టంచేసింది. యూనస్‌ను పదవి నుంచి తొలగించి సైన్యమే అధికార పగ్గాలు చేపట్టబోతున్నట్లు బంగ్లాదేశ్ ప్రసార మాధ్యమాల్లో వరుసగా కథనాలు వస్తున్నాయి. బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్ ఉజ్ జమాన్ నేతృత్వంలో సైన్యం సోమవారం అత్యవసరంగా సమావేశమైంది. ఐదుగురు లెఫ్టినెంట్ జనరల్స్, ఎనిమిది మంది మేజర్ జనరల్స్, ఇండిపెండెంట్ బ్రిగేడ్ కమాండింగ్ అధికారులు, పలువురు ఆర్మీ అధికారులు ఈ భేటీకి హాజరయ్యారు. భవిష్యత్తు కార్యాచరణపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. దేశంలో తొలుత అత్యవసర పరిస్థితిని(ఎమర్జెన్సీ) ప్రకటించి, ఆ తర్వాత మహమ్మద్ యూనస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసే అవకాశం ఉన్నట్లు బంగ్లాదేశ్ మీడియా అంచనా వేస్తోంది. సైన్యం ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు చెబుతోంది. సైనిక ఉన్నతాధికారుల అత్యవసర సమావేశమేదీ జరగలేదని బంగ్లాదేశ్ సైన్యం తేల్చిచెప్పింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. తప్పుడు ప్రచారం చేయొద్దని సూచించింది. మహమ్మద్ యూనస్‌పై తిరుగుబాటు అంటూ వస్తున్న వార్తల్లో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టంచేసింది. ప్రభుత్వాన్ని కూలదోయాలన్న ఉద్దేశం లేదని పరోక్షంగా తేల్చిచెప్పింది.

# ప్రపంచ దృష్టిని ఆకర్షించేందుకే అందాల పోటీ

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నామని చెప్పారు. దీన్ని కొంతమంది వక్రీకరించడం సరికాదన్నారు. ఎక్సైజ్, పర్యాటకశాఖ పద్దులపై శాసనసభలో మంగళవారం చర్చ జరిగింది. సభ్యులు లేవనెత్తిన పలు సందేహాలకు మంత్రి బదులిచ్చారు. పర్యాటకరంగం ద్వారా ఉద్యోగ ఉపాధి పెద్దఎత్తున కల్పిస్తున్నామని, పర్యాటక పాలసీ ద్వారా ఐదేళ్లలో రూ. 15 వేల కోట్ల పెట్టుబడులు, 3 లక్షల మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఎకోవెల్‌నెస్ టూరిజాన్ని అభివృద్ధి చేస్తామని, యాదగిరిగుట్ట సహా 27 ప్రత్యేక టూరిజం కేంద్రాలను గుర్తించినట్టు చెప్పారు. అంతర్జాతీయ సమావేశాలకు 20 వేల మంది సామర్థ్యంతో కన్వెన్షన్ సెంటర్ కట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో బెల్ట్‌షాప్‌ల నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. 1,200 మంది కొత్త వృద్ధ కళాకారులకు పెన్షన్లు ఇవ్వబోతున్నామని, తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన గద్దర్ సహా పలువురు ప్రముఖ కళాకారులకు రూ. కోటి ఇవ్వనున్నట్టు చెప్పా రు. కాగా, అందాల పోటీ వల్ల ఆదాయం వస్తుందని, ఉద్యోగాలు వస్తాయని చెప్పడం ఏం న్యాయమని బీఆర్ఎస్ నేత కేటీఆర్ ప్రశ్నించారు. ఈ పోటీలకు రూ.54 కోట్లు వ్యయం చేస్తున్న సర్కారు, అదే ఫార్ములా వన్‌కు నిధులు వ్యయం చేయడాన్ని తప్పుపట్టడం డబుల్ స్టాండర్డ్ కాదా అని ప్రశ్నించారు. సచివాలయం ఎదుట అంబేద్కర్ విగ్రహానికి ఎందుకు ముసుగు తొలగించలేదని అడిగారు. దీనికి మంత్రి జూపల్లి బదులిస్తూ, అంబేద్కర్ విగ్రహం పెట్టడానికి బీఆర్ఎస్‌కు పదేళ్లు ఎందుకు పట్టిందని ప్రశ్నించారు.

సుదీర్ఘ చర్చ అనంతరం పలు పద్దులను శాసనసభ మంగళవారం ఆమోదించింది.

# మద్యం స్కాంపై సమగ్ర దర్యాప్తు!

(మొదటి పేజీ తరువాయి)



బినామీ పేర్లతో దుబాయ్, ఆఫ్రికాలకు తరలించారన్న ఆరోపణలపై హోంమంత్రి ఆరా తీశారు. హైదరాబాద్‌కు చెందిన ఎన్.సునీల్‌రెడ్డి రూ.2 వేల కోట్లను దుబాయ్‌కి తరలించిన కీలకపత్రాలను లావు అందించారు. ఈ లావాదేవీలపై ఈడీ క్షుణ్ణంగా దర్యాప్తు జరిపితే అనేక కీలక వివరాలు బయటపడతాయన్నారు. ఈ విషయంపై తాము క్షుణ్ణంగా దర్యాప్తు జరిపిస్తామని అమిత్ ఆయనకు హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఏపీ మద్యం కుంభకోణం పర్యవసానాల వల్లే ఒక ఎంపీ రాజీనామా చేసి, రాజకీయాల నుంచి నిష్క్రమించారని కూడా లావు వివరించారు. రాష్ట్రంలోని 22 డిస్టిలరీలను చేజిక్కించుకుని అర్థంపర్థం లేని బ్రాండ్లతో 26 కొత్త కంపెనీలను ప్రారంభించారని, అంతర్జాతీయ బ్రాండ్లన్నింటినీ వెళ్లగొట్టారని తెలిపారు. ప్రభుత్వ దుకాణాలలో రూ.99 వేల కోట్ల మేరకు అమ్మకాలు జరిగితే, అందులో రూ.690 కోట్లు మాత్రమే డిజిటల్ లావాదేవీలు జరిగాయని, మిగతా సొమ్ములో అత్యధిక భాగం జగన్, ఆయన అనుయాయులు కబళించారని వివరించారు. కాగా, సోమవారం లోక్‌సభలో 2025-26 ఆర్థిక బిల్లుపై లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ జగన్ మద్యం కుంభకోణాన్ని వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 20 మంది ప్రైవేట్ ఐఎంఎఫఎల్‌లను, డిస్టిలరీలను అక్రమంగా ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకుని, 60శాతం ఉత్పతి సామర్థ్యాన్ని కొత్తగా ఏర్పాటైన కంపెనీలకు అప్పగించారని ఆరోపించారు. 2019-2024 మధ్య 38 కొత్త బ్రాండ్లను వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, అవన్నీ అధికార పార్టీ అనుబంధ వ్యాపారులకు చెందినవని తెలిపారు. 26 కొత్త కంపెనీలు భారీ లాభాలు పొందాయని, రూ.20,356 కోట్ల విలువైన మద్యం అమ్మకాలను గోప్యంగా నిర్వహించారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మద్యం ట్రసకరణను పూర్తిగా నియంత్రించిందని, అధికార పార్టీ సహచరుల నియంత్రణలో ఉన్న బ్రాండ్‌లకు మాత్రమే అనుకూలంగా వ్యవహరించిందని విమర్శించారు. రూ.2,000 కోట్లు ఒక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ పేరుతో దుబాయ్‌కి మళ్లించారన్నారు. ఏపీలో మద్యం స్కాంకు కారణమైన వారిపై దర్యాప్తు చేసి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

# కేబినెట్ విస్తరణ.. మూడున ముహూర్తం!

(మొదటి పేజీ తరువాయి)

విస్తృత చర్చ జరిగింది. అటు కాంగ్రెస్ శ్రేణులు, ఇటు రాజకీయ వర్గాలతో పాటు శాసనసభ బడ్జెట్ సమావేశాలకు హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా చర్చోపచర్చలు సాగించారు. మంగళవారం శాసనసభ లాబీల్లో మంత్రివర్గ విస్తరణే ప్రధాన చర్చనీయాంశం అయ్యింది. ఢిల్లీ వేదికగా జరిగిన చర్చల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చాంబర్ ఎమ్మెల్యేలతో హడావుడిగా కనిపించింది. పలువురు ఆశావహ ఎమ్మెల్యేలతో పాటు మంత్రులు భట్టి చాంబర్‌కు వచ్చి చర్చలు జరిపారు. అసలు ఢిల్లీలో ఏం జరిగిందన్న దానిపై ఆరా తీశారు. మరోవైపు రాజగోపాల్‌రెడ్డి, వివేక్, శ్రీహరిలకు బెర్తులు ఖాయమయ్యాయన్న వార్తల నేపథ్యంలో అసెంబ్లీలో ఈ ముగ్గురికి అభినందనలు వెల్లువెత్తాయి. అసెంబ్లీ సమావేశాల విధులకు హాజరైన వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, జర్నలిస్టులు కూడా ఆ ముగ్గురిని కలిసి అభినందనలు తెలిపారు. అందరికీ కృతజ్ఞతలు తెలిపిన ఆ ముగ్గురూ.. మరోవైపు ఇంకా సమాచారమేమీ లేదంటూ దాటవేసే ప్రయత్నం చేశారు.

**ఢిల్లీలో సాయంత్రం వరకు సీఎం కసరత్తు**

మంత్రివర్గ విస్తరణపై అధిష్టానంతో చర్చలు జరిపేందుకు సోమవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకున్నారు. అంతకుముందు మంగళవారం ఉదయం నుంచి హైదరాబాద్ బయలుదేరేంతవరకు ఢిల్లీలో ఒంటరిగానే గడిపారు. ఎలాంటి అపాయింట్‌మెంట్లు, పార్టీ పెద్దలతో ములాఖత్‌లకు వెళ్లని రేవంత్ మంత్రివర్గ కూర్పుపై ఏకాంతంగా కసరత్తు చేశారనే చర్చ జరుగుతోంది. కొత్తగా కేబినెట్‌లోకి తీసుకునే మంత్రులకు శాఖలు, ప్రస్తుతమున్న మంత్రుల శాఖల్లో మార్పుల గురించి ఓ అభిప్రాయానికి వచ్చే దిశలో ఆయన కసరత్తు చేశారని, ఈ మేరకు అధిష్టానానికి సమాచారమిచ్చారని తెలుస్తోంది. ఈ కసరత్తు నేపథ్యంలోనే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పటికీ సాయంత్రం వరకు ఢిల్లీలోనే ఉండిపోయారని చెబుతున్నారు. కేబినెట్‌లోకి కొత్తగా నలుగురు లేదా ఐదుగురిని తీసుకుంటారనే చర్చతో పాటు ప్రస్తుత మంత్రుల్లో ఒకరిద్దరికి ఉద్వాసన పలకవచ్చనే చర్చ కూడా జరుగుతోంది. ఇందుకు సంబంధించి ఓ మహిళా మంత్రితో పాటు దక్షిణ తెలంగాణకు చెందిన మరో మంత్రి పేర్లు వినిపిస్తున్నాయి. వీరిని తప్పించేందుకు కారణాలున్నాయని కొందరు చెబుతుండగా, అధిష్టానం ఇప్పుడే ఆ నిర్ణయం తీసుకోదని, ప్రస్తుతమున్న మంత్రులంతా కొనసాగుతారని, కొత్తగా కొందరు మంత్రులవుతారని టీపీసీసీ వర్గాలంటున్నాయి. శాఖల మార్పుపై కూడా విస్తృత చర్చ జరుగుతోంది. ఒక సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు కీలక మంత్రులకు చెందిన శాఖల్లో మార్పులుంటాయని, ఓ మహిళా మంత్రికి అదనపు బాధ్యతలిస్తారనే ఊహాగానాలు విన్పిస్తున్నాయి. మరోవైపు డిప్యూటీ స్పీకర్‌గా లంబాడా సామాజిక వర్గానికి చెందిన నల్లగొండ జిల్లా దేవరకొండ ఎమ్మెల్యే ఎన్.బాలూనాయక్ పేరు ప్రముఖంగా వినిపిస్తుండగా, కొత్తగా కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి పేరు కూడా చర్చలోకి వచ్చింది. డిప్యూటీ స్పీకర్‌గా ఈమెను నియమించే అవకాశాలు కూడా ఉన్నాయని అంటున్నారు. మరోవైపు చీఫ్ విప్ పదవిలో ఎవరిని నియమిస్తారు?, విప్‌లలో ఎవరికైనా మంత్రిగా అవకాశమిస్తే వారి స్థానంలో ఎవరిని నియమిస్తారన్న దానిపైనా రకరకాల చర్చలు జరుగుతుండడం గమనార్హం.



సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
బుధవారం 26 -3-2025



# శక్తి యాప్ తో మహిళలకు భద్రత






## కనిగిరి సీఐ ఖాజావలి

కనిగిరి అస్త్రం ప్రతినిధి : మహిళలు ఆపద సమయాలలో రక్షణ కల్పించడానికి శక్తి యాప్ భద్రత నిస్తుందని కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ ఖాజావలి అన్నారు . మంగళవారం పట్టణంలోని ఎం ఎన్ ఎం కళాశాలలో స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో శక్తి యాప్ పై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన కనిగిరి సిఐ ఖాజావలి మాట్లాడుతూ శక్తి యాప్ మహిళలు, బాలికలు తమ ఆండ్రాయిడ్ ఫోన్లలో ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకొని మహిళలు సైతం చైతన్యం కావాలని తెలిపారు. సమాజంలో మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు దాడుల నుంచి తమను తాను కాపాడుకునేందుకు ప్రభుత్వం తెచ్చిన శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచం వంటిదని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న మహిళలను రక్షించే క్రమంలో శక్తి యాప్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ ఫోన్ వినియోగిస్తున్న ప్రతి మహిళలకు శక్తి యాప్ పై అవగాహన కల్పించిచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమ చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఫోన్లో నిక్షిప్తం చేయించి ఆపదలో ఉన్న సమయంలో ఉపయోగించే విధంగా పోలీస్ శాఖ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎస్ ఓ ఎస్ బటన్ నొక్కడం ఫోన్లు గట్టిగా అటు ఇటు కదపడం ద్వారా ఆపదలో ఉన్న మహిళ యొక్క లొకేషన్ సంబంధిత శక్తి కాల్ సెంటర్ కు చేరవేయబడి తదుపరి సంబంధిత పోలీస్ స్టేషన్ ద్వారా తక్షణ సహాయం అందించబడుతుందని అన్నారు. బెట్టింగ్ వంటి వాటి పట్ల దూరంగా ఉండాలి అన్నారు. శక్తి యాప్ నేడు మహిళల చేతిలో వజ్రాయుధం అనీ చాటి చెప్పాలన్నారు . శక్తి యాప్ తో పాటు మహిళా స్వీయ రక్షణ కూడా కలిగి ఉండాలన్నారు. ఫోక్స చట్టం పై అవగాహనా కలిగి ఉండాలి అన్నారు. బాలికలు యువతులు బయటకు వెళ్లే సమయాలలో చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళల రక్షణకు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సరోజిని, అంగన్వాడీ సూపర్వైజర్లు షేక్ జరీనా, ఎం వి ఎస్ పార్వతి,జి ఎన్ మల్లీశ్వరి, ఎ ధనలక్ష్మి, స్వయంకృషి సేవా సంస్థ ప్రతినిధులు చింతలపూడి వాసు, సి. హెచ్.నరసింహారావు (బుజ్జి), పోలీసు సిబ్బంది సుధాకర్, బాషా పాల్గొన్నారు.




## ఒకేసారి పన్ను చెల్లిస్తే 50% వడ్డీ మాపి



చీమకుర్తి అస్త్రం ప్రతినిధి : ప్రభుత్వం వారి ఆదేశముల మేరకు ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారికి ఇప్పటి వరకు వున్న వడ్డీ నుండి 50% వడ్డీ మాఫీ చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు పాత బకాయిలతో కలిపి 2024- 25 సంవత్సరం వరకు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారి ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నుల పై ఉన్న వడ్డీ నుండి 50 % వడ్డీని తగ్గించబడునని కావున పట్టణ ప్రజలు ఈ సువర్ణ అవకాశమును సద్వినియోగం చేసుకొని మీ మీ ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించి 50% వడ్డీ మినహాయింపు పొందవచ్చు అన్నారు.ఈ అవకాశం 31-3 -2025 వరకు మాత్రమే కలదని, పట్టణ ప్రజల సౌకర్యార్థం ఆదివారము, పండుగ సెలవు దినములలో కూడా ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు నీటి పన్నులు కట్టించుకొను కౌంటర్ తెరిచి ఉంచబడుననీ, ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరారు.

## పోక్స్ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

**సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీకాంత్ బాబు.**



ఒంగోలు అస్త్రం ప్రతినిధి: పోకు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్. శ్రీకాంత్ బాబు అన్నారు. మంగళవారం ఒంగోలు రూరల్ సర్కిల్ పరిధిలోని మద్దిపాడు మండలంలోని లింగంగుంట గ్రామంలో లోని జడ్పీ హైస్కూల్ లో,నాగులుప్పలపాడు గ్రామంలోని జడ్పీ హైస్కూల్ ను సందర్శించి హెడ్మాస్టర్ ఉపాధ్యాయులకు ఫోక్సో యాక్ట్ , క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, చిల్డ్రన్స్ పై అవగాహన సదస్సుని నిర్వహించారు.పిల్లల పట్ల ఉపాధ్యాయులు ఏ విధంగా వ్యవహరించాలని, స్కూలులో టీచర్స్ పై వచ్చిన ఆరోపణలు పై ఈ మధ్యకాలంలో విద్యార్థులు విద్యార్థినీల పై జరుగుతున్న లైంగిక దాడులు, వారిపట్ల కొంతమంది ఉపాధ్యాయ ప్రవర్తిస్తున్న తీరు, సమాజంలో జరుగుతున్న నూతన పోకడలపై వారికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఎవరైనా పిల్లలు ఏదైనా లైంగిక వేధింపులు గురించి సమాచారాన్ని వారికి తెలియజేస్తే దానిని వెను వెంటనే పోలీసు వారి దృష్టికి తీసుకు రావాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలలో ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీకాంత్ బాబు, లింగం గుంట జడ్పీ హై స్కూల్ హెడ్మాస్టర్ ఎమ్ రామారావు,వారి సిబ్బంది, నాగులుప్పలపాడు జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ ఎమ్ వెంకటసుబ్బయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏ పీ బి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గా ఉమాకాంత్



కనిగిరి అస్త్రం ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన మారెళ్ల ఉమాకాంత్ ను ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి గా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రధాన కార్యదర్శి మనోహర్ రావు ఉత్తర్వులు ఇచ్చారు. కాగా ఉమాకాంత్ కనిగిరి బ్రాహ్మణ సంఘానికి రెండు పర్యాయాలు ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఉమాకాంత్ కు పదవి రావటం పట్ల కనిగిరి బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు మాచవరం సుబ్రహ్మణ్యం,పరసు గోపి, బ్రాహ్మణ సంఘం నాయకులు మతుకుమల్లి భాస్కర్, మనోహర్,వంశీకృష్ణ శర్మ, సింగరాజు నరసింహారావు,మారేళ్ల మధు, మాలకొండేశ్వర రావు, సింగంపల్లిఫణి,హనుమంతరావుహర్షం వ్యక్తంచేశారు.

## గోవాడ సుగర్స్ కాటాల వద్ద కూలీలకు, డ్రైవర్ల కు వేతనాలు ఎగ్గొట్టిన ట్రాన్స్ పోర్ట్ ఆపరేటర్ పై చర్యలు తీసుకోవాలి.



చోడవరం అస్త్రం ప్రతినిధి : గోవాడ సుగర్స్ పరిధిలోని చెరుకు తూనిక కేంద్రాలు నుండి చెరుకు తరలించే ట్రాన్స్ పోర్ట్ ఆపరేటర్ కాటాల వద్ద కూలీలకు, ట్రాక్టర్ డ్రైవర్ల కు ఇవ్వాల్సిన బకాయిలు ఎగ్గొట్టి పరారీ అయిన ఆపరేటర్ పై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి వి.వి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి గూనూరు వరలక్ష్మి రైతు నాయకులు నాగిరెడ్డి సత్యనారాయణ లు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నెలల తరబడి చెరకు కాటాల వద్ద చెరుకు ను ఫ్యాక్టరీ కి తరలించి డబ్బులు చెల్లి0చాల్సిన సమయంలో ఫ్యాక్టరీ పేమెంట్ అందుకుని పరారీ అయిపోయాడని తెలిపారు. కూలీలకు, డ్రైవర్లకు సుమారు 12 లక్షల రూపాయలు మేర చెల్లించకుండా వెళ్ళి పోవడంతో వారు అయోమయం లో పడ్డారన్నారు. ఇటువంటి దుర్మార్గ చర్యలకు పాల్పడే వారిని, ఫ్యాక్టరీ ఎం.డి., మేనేజిమెంటు అధికారులు కళాసీలు, ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు బకాయిలు కోసం విచారణ చెయ్యకుండా, ఆపరేటర్ కు పూర్తి బకాయిలు చెల్లించి చేతులు దులుపుకోవడం భాద్యతా రాహిత్యం గా వ్యవహరించారు. కాటాల నుండి రోజులు తరబడి చెరుకు తీసుకు రాకుండా ఇప్పటివరకు చెరుకు ఎండకు ఎండి, రైతులను ఇబ్బందులకు గురిచేసిన యాజమాన్యం వైఖరి నేడు కూలీలకు, డ్రైవర్లకు కూలీ డబ్బులు ఎగ్గొట్టే స్థితిలోకి నెట్టిన ఫ్యాక్టరీ యాజమాన్యమే భాద్యత వహించి కూలీలకు, డ్రైవర్లకు పేమె%శీ%ట్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే కూలీలు, డ్రైవర్లు తో కలిసి ఆందోళన కు దిగాల్సి వస్తుందని కార్మిక సంఘం నాయకులు హెచ్చరించారు.

## నేడు మండల వైసిపి సమీక్ష సమావేశం

**మండల పార్టీ అధ్యక్షులు కస్తూరి రెడ్డి**



కనిగిరి అస్త్రం ప్రతినిధి : మండలం లోని వైసిపి కార్యకర్తల సమీక్ష సమావేశం బుధవారం ఉదయం 10 గంటలకు కనిగిరి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి మండల కమిటీలకు సంబంధించి నాయకులు,కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు,ఈ సమావేశానికి ముఖ్య అతిధిగ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొంటున్నారని, లోని కార్యకర్తలు నేతలు అనుబంధ సంఘాల అధ్యక్షులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## ఎట్టకేలకు తాగునీటి సరఫరా



చీడికాడ అస్త్రం ప్రతినిధి : చీడికాడ మండల కేంద్రంలో ఎట్టకేలకు తాగునీటి సరఫరా అయింది. మండల కేంద్రంలో బీసీ కాలనీ, డోకల కాలనీ, బొడ్డు వారి కల్లాలు ప్రాంతాలకు తాగునీరును అందించేందుకు జలజీవన్ మిషన్ ద్వారా వెలుగు కార్యాలయం వద్ద మంచినీటి పథకాన్ని నిర్మించారు. మంచినీటి పథకం మోటర్ మరమ్మతు రావడంతో రెండు రోజులుగా తాగునీరు సరఫరా నిలిచిపోయింది. దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు అంటారు. దీనిపై కథనాలు ప్రచురితం కాక స్పందించిన తాగునీటి సరఫరా విభాగం శాఖ ఏఈ కనకమ్మ సిబ్బందిని ఆదేశించడంతో మంగళవారం మరమ్మతులు చేపట్టి తాగునీటిని సరఫరా చేశారు.

## దళారి చేతుల్లో మోసపోతున్న జీడి మామిడి రైతులు

**ప్రభుత్వమే జీడి పిక్కలు కొనుగోలు చేయాలి**

**పి ఏ సీ స్ మాజీ చైర్మన్ సుమర్ల సూరిబాబు**



కొయ్యూరు అస్త్రం ప్రతినిధి : జీడి పై ఆధారపడిన రైతులు దళారుల చేతుల్లో మోసపోతున్నారని, ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పిఎసిఎస్ మాజీ చైర్మన్ సమగ్ర సూరిబాబు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అల్లూరి జిల్లా లోని కొయ్యూరు మండల పరిధిలో 33 పంచాయతీలు ఉన్నాయని. అక్కడ ఎక్కువ శాతం జీడి మామిడి తోటలపై ఆధారపడి రైతులు జీవిస్తున్నారన్నారు.సుమారు మండల పరిధిలో 5000 ఎకరాలు పైబడే ఉంటాయని,ప్రతి రైతుకి ఈ పంట జీవనాధారం కానీ ప్రభుత్వం ఈ పంటపై నిర్లక్ష్యం చేస్తుందే తప్ప రైతుకు ఆదుకోవడం లేదని, కాఫీ మాదిరిగా ఐటీడీఏ పరిధిలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని జీడిమామిడి పిక్కలు కొనే ఏర్పాటు చేసినట్లయితే రైతులకు గిట్టుబాటు ధర వస్తుందని. రైతు దళారిలచేతుల్లో మోసపోకుండా మంచి రేటుకి అమ్ముకోవడానికి అవకాశం ఉంటుందని. పైన మార్కెట్లో ఎంత రేటు ఉన్న లోకల్ గా ఉన్నదళారీలు అందరూ ఏకమై మార్కెట్లో ఉన్న రేటు కన్నా తక్కువగా కొంటున్నారని. దీనివల్ల రైతులకు భారీ నష్టం వాటిల్లుతుందని,అల్లూరి జిల్లా కలెక్టర్ , పిఓ ,వెంటనే స్పందించి ప్రభుత్వ మార్కెటింగ్ కి అమ్మే విధంగా చొరవ తీసుకోవాలని సూరిబాబు కోరారు.

4
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం 26 -3-2025

# జిల్లా పోలీసులకు ఉగాది పురస్కారాలు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం








## జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా




అనకాపల్లి, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: ఉగాది పండుగను పురస్కరించుకుని, అనకాపల్లి జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతిభావంతమైన పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సేవా పతకాలను ప్రకటించింది. ఈ సందర్భంగా, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా,పతకాలు అందుకున్న పోలీసు అధికారులను అభినందిస్తూ, వారి సేవలను ప్రశంసించారు.జిల్లా పోలీసు శాఖలోని వివిధ విభాగాల్లో విశేష సేవలందించిన 8 మంది పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పతకం, సేవా పతకాలు ప్రకటించింది. జిల్లా పోలీసు విభాగం పంపిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, క్రింది అధికారులకు ఈ గౌరవాన్ని అందజేసింది:ఉత్తమ సేవా పతకం అందుకున్న పోలీసు అధికారిబి.శ్రీనివాసరావు( ఏఎస్ఐ, అనకాపల్లి స్పెషల్ బ్రాంచ్) సేవా పతకాలు అందుకున్న పోలీసు అధికారులు ఎల్.మన్మధరావు (రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఆర్మ్డ్ రిజర్వు)కె.భోజరాజు( ఏఆర్ఎస్ఐ, ఆర్మ్డ్ రిజర్వు) కె.జె.ఐ.జి.ప్రదీప్ కుమార్ (ఏఎస్ఐ, అనకాపల్లి సిసిఎస్ పోలీస్ స్టేషన్)పి.సత్యనారాయణ( హెడ్ కానిస్టేబుల్, అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్)వై.ఆనందరావు( హెడ్ కానిస్టేబుల్, ఏ.ఆర్)ఈ.తవిటి నాయుడు(కానిస్టేబుల్, ఏ.ఆర్) ఆర్.రమణ(కానిస్టేబుల్, నర్సీపట్నం రూరల్)ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ,ఈ గౌరవప్రదమైన పురస్కారాలు అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ప్రతిష్ఠను రాష్ట్ర స్థాయిలో మరింత ఉన్నతంగా నిలిపాయి. పురస్కారాలు అందుకున్న ప్రతి ఒక్కరూ ఇదే కర్తవ్యపరమైన జోష్‌తో పని చేసి, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలను అందించాలని పేర్కొన్నారు.పోలీసు శాఖలో నిరంతరం నిబద్ధతతో పని చేస్తున్న ప్రతి పోలీసు అధికారికి ఇది ప్రేరణగా మారుతుందని, భవిష్యత్తులో మరింత మంది ఉత్తమ సేవలందించి పురస్కారాలు అందుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.




## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



చోడవరం అస్త్రం ప్రతినిధి : చోడవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2024- 25 విద్యా సంవత్సరానికి గాను డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏ. నాగరాజు తెలిపారు. వివిధ కంపెనీలు జరిపిన ప్రాంగణ ఇంటర్వ్యూలలో తమ కళాశాల నుండి 87 మంది విద్యార్థిని, విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. వీరిలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ బ్రాంచ్ నుండి అత్యధిక వేతనం, సంవత్సరానికి రూ. 9.02 లక్షలు తో బి. శ్రావణి ప్రియ (22635 - ఈసీ - 007) టెక్సాస్ ఇన్స్ట్రుమెంట్స్ కంపెనీకు ఎంపిక అయి, జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. కంప్యూటర్ బ్రాంచ్ నందు పి.జయంత్ (22635 - సీ.ఎం. -32) సంవత్సరీక వేతనం 8 లక్షలతో తాట్ వర్క్స్ (ప్రైవేట్)ఇండియాకు ఎంపికై జిల్లా లో మగ విద్యార్థుల్లో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. కంప్యూటర్ ఇంజనీరింగ్ విద్యార్థులు 44, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇమ్యూనికేషన్ విద్యార్థులు 43 మంది వివిధ కంపెనీలకు ఎన్నికయ్యారని తెలియజేశారు. ఆయా కంపెనీలకు ఎన్నికైన విద్యార్థులకు నియామక పత్రాలను ప్రిన్సిపాల్ నాగరాజు, కంపెనీల విభాగాధిపతుల చేతులు మీదుగా అందజేసినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని అన్ని విభాగాధిపతులు, డి. రజిని, వై.వి. రత్నం, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎం. అలమండలో నూకాలమ్మ అమ్మవారి పండుగ

### భారీ ఎత్తున అమ్మవారి ఉత్సవానికి ఏర్పాట్లు

**- సర్పంచ్ దాడి జగన్**



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలోని ఎం. అలమండ గ్రామంలో ఈ నెల 27,28 తేదీల్లో శ్రీ నూకాలమ్మ అమ్మవారి కొత్త అమావాస్య పండుగ మహోత్సవంలు చేయడానికి భారీగా ఏర్పాట్లు చేయనున్నట్లు స్థానిక సర్పంచ్ దాడి జగన్ తెలిపారు.ఈ నెల 28వ తేదీన ( శుక్రవారం) ఐదు గంటల నుంచి అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. అదే రోజు మధ్యాహ్నం మూడు గంటల నుంచి జిల్లాస్థాయి ఎడ్ల పరుగుల ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి పావు తులం బంగారం, రెండవ బహుమతి రూ.16 వేలు, రూ. 13 వేలు, రూ. 10 వేలు, రూ. 8 వేలు, రూ. 6 వేలు, రూ. 5వేలు, రూ. 4 వేలు, రూ. 3 వేలు, రూ. 2 వేలు చొప్పున బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. రాత్రికి తీన్మార్ కోలాటాలు, భారీ ఎత్తున మందు గుండు సామాగ్రి, లైటింగ్ తో కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. అదేవిధంగా స్థానిక సర్పంచ్ దాడి జగన్, పోతల నాయుడు సహకారంతో మ్యాక్స్ ఈవెంట్ వారిచే డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

# స్థానిక సమస్యలు పరిష్కారానికై పంచాయతీ కార్యాలయం ముట్టడి

## ఈ. ఓ. కు వినతి పత్రం అందజేసిన మహిళా, ప్రజా సంఘాలు




చోడవరం అస్త్రం ప్రతినిధి : స్థానిక సమస్యలు పరిష్కారం కోరుతూ సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి గూనూరు వరలక్ష్మి అధ్వర్యంలో మంగళవారం చోడవరం మేజర్ పంచాయితీ కార్యలయాన్ని స్థానిక మహిళా, ప్రజా సంఘాలు మంగళవారం ముట్టడించారు. ఈ సందర్భంగా మహిళ సంఘం నాయకురాలు వరలక్ష్మి మాట్లాడుతూ కోటవీధి పరదేశమ్మ గుడి వెనుక, కారం మిల్లు ప్రక్క ప్రాంతంలో 30 ఏళ్ళ నుండి సుమారు100 కుటుంబాలు నివసిస్తున్నను, కనీస వసతులైన విద్యుత్ స్తంభాలు, వీధి లైట్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం శుభ్రత లేకుండా రోజూ దోమలు, పాములు, క్రిమికీటకాలతో సహజీవనం చేస్తున్నారని సి ఐ టి యు జిల్లా కార్యదర్శి గూనూరు వరలక్ష్మి, జిల్లా కోశాధికారి వి వి శ్రీనివాసరావు లు ఆవేదన వ్యక్తం చేశారు. కోటవీధి లోని సమస్యలపై సర్వే నిర్వహించి, మంగళ వారం పంచాయతీ కార్యాలయం ముట్టడించి నిరసన తెలియజేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శ కి వినతి పత్రం అందజేశారు. కోటవీధి లో కొన్ని నివాస ప్రాంతాల్లో ఏళ్ల తరబడి ఉంటున్నా కరంటు స్తంభాలు లేక వీధి లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్రైనేజీలు లేక దోమలు అంటురోగాలు తోను, కుళాయిలు లేక, రాక దాహార్తి తోను ప్రజలు, స్థానికులు నానా ఇబ్బందులు పడుతు న్నారని తెలిపారు. తరచూ కుళాయిలు రాక మంచి నీళ్ళు కు సుదూర ప్రాంతాలకు వెళ్లివలసి వస్తోందని మహిళలు వాపోయారు. ప్రజా సమస్యలపై అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. దీనికి పంచాయతీ ఈ. ఓ స్పందిస్తూ విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు స్థల పరిశీలన జరిపి, త్వరలో ఏర్పాటు చేస్తామని , రోజూ చెత్త సేకరణ కు డస్ట్ బిన్లు ఏర్పాటు చేస్తామని, మంచి నీటి కుళాయిలు పైప్ లైన్ కు స్థలం చూశామని పైప్ లైన్ వేయడానికి త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి సత్యనారాయణ, మహిళలు ఆర్.లక్ష్మి, కె. విజయలక్ష్మి , జె. సత్యవతి, అల్లంకి లక్ష్మి, వరలక్ష్మి, సూరమ్మ పాల్గొన్నారు.

## సీకా అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా గుమ్మడి శ్రీరామ్



చీడికాడ అస్త్రం ప్రతినిధి : సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ (సికా) అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా గుమ్మడి శ్రీరాములు నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు. సికా ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు.అందరికీ సామాజిక న్యాయం, ఆర్థిక న్యాయం, రాజకీయ న్యాయం సాధించడము, అవినీతిని అంతం చేయడం, రాష్ట్ర, దేశ అభివృద్ధికోసం, రాజ్యాంగ రక్షణకు, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి కాపు, తెలగ, బలిజ, ఒంటరి, తూర్పు, మున్నూరు కాపు కులస్థులు పెద్దన్న పాత్రతో నిరంతరం మరో స్వాతంత్ర్య పోరాటం చేయాలని కోరుతూ అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని దేవరపల్లి మండలానికి చెందిన వాకపల్లి గ్రామస్తుడు గుమ్మడి శ్రీరాములు అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహించడమే కాకుండా తనకు బాధ్యత కల్పించిన నాయకుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యత యుతంగా తన బాధ్యత నిర్వహిస్తానని గుమ్మడి శ్రీరామ్ ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం 26 -3-2025



# జీడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

## దేవరాపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద గిరిజనుల ధర్నా






దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : జీడి పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి జీడీ పిక్కలకు కేజీ రెండు వందలు రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని, పోడు పారెస్టు భూములకు పట్టాలు ఇవ్వాలని, గతంలో పట్టాలు ఇచ్చిన వారందరికీ ఆన్ లైన్ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం అద్వర్యంలో గిరిజనులు, పేదలు మంగళవారం దేవరాపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న, మండల కార్యదర్శి బి.టి దోర మాట్లాడారు. జీడి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వరి, చెరకు, పత్తి పంటలకు మద్దతు ధర ప్రక టిస్తుందని, జీడి పంటకు మాత్రం ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడం లేదన్నారు. మార్కెట్ సౌకర్యం కల్పించక పోవడం, ధర కూడా నిలకడగా ఉండక పోవడం జీడిపిక్కల పంట సమయంలో వ్యాపారులు ధర తగ్గించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. వ్యాపారుల చేతికి జీడిపిక్కలు చేరిన తరువాత ఆమాంతంగా జీడి ధర పెరుగుపోతుందని తెలిపారు. రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రాక నష్టపోతున్నారని అవేదన వ్యక్తం చేసారు. జీడి పిక్కల ధర ప్రభుత్వం శాస్త్రీయంగా నిర్ణయించి అమలు చేయక పోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి, జీడి రైతులను మోసగిస్తున్నారని తెలిపారు .గత అనేక సంవత్సరాలుగా పేదలు, గిరిజనులు పోడు పారెస్టు భూములు సాగుచేసు కుంటున్నారని వారికి పట్టాలు ఇవ్వడం లేదని తెలిపారు. గతంలో పట్టాలు మంజూరు చేసిన వారికి ఆన్ లైన్ చేయడం లేదన్నారు. రీసర్వే చేసిన రైతులకు పాస్ బుక్కులు ఇవ్వకుండా జాప్యం చేయడంతో రైతులు తహశీల్దార్ కార్యాలయం చుట్టు తిరుగుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం తహశీల్దార్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టి. శంకర్, సిహెచ్. చినదేముడు, యం. ఎర్రునాయుడు, జె. ఈశ్వరావు, మాసాద సన్యాసరావు, బి. నాగేశ్వరరావు, కె. రాముడు, రాజుతో పాటు అధిక సంఖ్యలో గిరిజనులు, రైతులు మహిళలు పాల్గొన్నారు.



## మాజీ డిప్యూటీ సీఎం సహకారంతో తాగునీటి సమస్య పరిష్కారం

చీడికాడ అస్త్రం ప్రతినిధి: మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సహకారంతో తాగునీటి సమస్య పరిష్కారం అయిందని వైసిపి నేత పాటూరి రమణ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని మంచాల గ్రామంలో కొన్నిచోట్ల తాగునీటి సమస్య నెలకొందని ఈ సమస్యపై అధికారులకు పలుమార్లు తెలిపిన స్పందించలేదన్నారు. దీంతో మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆయన జిల్లా పరిషత్ మండల పరిషత్ నిధుల నుండి రెండు బోర్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేశారన్నారు. దీంతో గ్రామంలోని పెద్దింటి అప్పలనాయుడు, కర్ణం వారి కల్లాలు, వద్ద ఒక బోరు. భూలోకమ్మ గుడి వద్ద మరో బోరు నిర్మించేందుకు గాను మంగళవారం కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వైసిపి నేతలు ఈసింశెట్టి దేవుడు, పెద్దింటి అప్పలనాయుడు, బోను శ్రీరామ్ మూర్తి, పెద్దింటి మహేష్, యువకులు పాల్గొన్నారు.

## మురుగు పాలెం లో శ్రీశ్రీశ్రీ సిద్ధి వినాయక తీర్థ మహోత్సవం



కే.కోటపాడు,అస్త్రం ప్రతినిధి : కే. కోటపాడు మండలం గొందుపాలెం శివారు మురుగు పాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ సిద్ధి వినాయక తీర్థ మహోత్సవం సందర్భంగా మంగళవారం ఘనంగా భక్తులు ఆలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో దీప ధూప నైవేద్యాలతో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కీర్తిశేషులు వంటకు కృష్ణారావు గారి దివ్య ఆశీస్సులతో, అలాగే సమాజ మిత్ర వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన జరిపారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు భాగంగా ఆరోజు మధ్యాహ్నం 4 గంటల నుండి మహిళచే కోలాటం జరుగును.ఈ కార్యక్రమంలో ముర్రు వెంకటరావు మాస్టారు, ముర్రు చిన్న ఈశ్వర్ రావు ఎల్ఐసి, ముర్రు పెద ఈశ్వర్ రావు ఎల్ఐసి దొగ్గ అడివి నాయుడు, దొగ్గ వెంకట్రావు, దొగ్గ అర్జున్,వంటకు రమేష్, పవన్, గంగాధర్, బేరి అప్పారావు, దొగ్గ సాగర్,వంటకు చంద్రహాసన్, దేవుడు బాబు, సన్యాసినాయుడు పాల్గొన్నారు.

## కేజీబివి లో ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానం



జి.మాడుగుల, అస్త్రం ప్రతినిధి: జి మాడుగుల మండలంలోని జి.ఎమ్. కొత్తరు కస్తూరిబా గాంధీ విద్యాలయంలో 6, 7, 9, 10, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఈనెల 22 నుంచి ఏప్రిల్ 11 వరకు ఆన్ లైన్ ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్థానిక కేజీబీవీ ఎస్ ఓ కే. పద్మ తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఆన్లైన్లో ధరఖాస్తు చేసు కోవాలని ఆమె స్పష్టం చేశారు. 6వ తరగతి -40 సీట్లు,ఇంటర్ మొదటి సంవత్సరం బై పి సీ గ్రూప్ కు, -40 సీట్లు, ద్వితీయ సంవత్సరానికి -02 సీ ట్లు, 7వ తరగతికి - 03 సీట్లు, 9వ తరగతికి 02 సిట్లు, 10వ తరగతికి 01, సీటు ఖాళీలు కలదని తెలిపారు.ఏడాది పాటును డ్రాప్ ఔటు లో ఉన్నవారు అర్హులని అభ్యర్థులకు తల్లిదండ్రులు లేని వారికి ముందుగా సీట్లు కేటాయించబడునని, అర్హత గల వారు అన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, మరింత సమాచారం కోసం 9347527010, 9391024478, 9493529235, 94416 93087,ఈ నంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపల్ పద్మ తెలిపారు.



## ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా యలమంచి

కె కోటపాడుఅస్త్రం ప్రతినిధి: అనకాపల్లి లోఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం మంగళవారం బి. వెంకటేష్, బి. ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి విశాఖపట్నం ఉమ్మడి జిల్లా నుండి సుమారుగా 300 మంది విలేకరులు హాజరయ్యారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో మాడుగుల నియోజకవర్గం ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడిగా పనిచేసిన యలమంచిలి ధర్మారావును అనకాపల్లి జిల్లా నూతన కార్యవర్గం ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేకరుల సంక్షేమానికి ఎల్లవేళలా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. జిల్లా కార్యవర్గంలో అవకాశం కల్పించిన గంట్ల శీను బాబు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సర్వసభ్య సమావేశంలో మాడుగుల నియోజకవర్గం నుండి వేగి రామారావు, కుబిరెడ్డి సన్నిబాబు, కె .రామకృష్ణ, నాగిరెడ్డి శ్రీనివాసరావు, కుబిరెడ్డి అర్జున్, ఎం అర్జున్, పల్లా అప్పారావు. త్రినాథ రావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు ధర్మారావుకు అభినందనలు తెలియజేశారు.



## అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : పిల్లలు శరీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహార ప్రాముఖ్యత, ఎంత అవసరమో ప్రతి అంగన్వాడీ బోధకులతో పాటు తల్లులు తెలుసుకోవాలని సమగ్ర శిశు అభివృద్ధి అధికారి (సీ డీ పీ ఓ) వి.మంగతాయారు అన్నారు. పోషణ్ మీ-పడ్డాయి బీ శిక్షణా కార్యక్రమం మూడవ బ్యాచ్ రెండవ రోజు మంగళవారం జరిగింది.ఈ శిక్షణ 24 నుంచి 26 బుధవారంతో మగియనుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0-5 సంవత్సరాల లోపు పిల్లల్లో పోషకాహారం ప్రాముఖ్యత పోషకాలు లోపం ఐరన్ లోపం, రక్తహీనత, విటమిన్ ఏ, విటమిన్ డి, అయోడిన్, కాల్షియం వాటిని పిల్లల్లో ఎంత శాతం ఉన్నాయి. వయసుకు తగ్గా బరువు, శారీరక, మానసిక ఎదుగుదల వైద్య సిబ్బంది మాతా శిశు సంరక్షణ కార్డులో, మన అంగన్వాడీ చార్టు ప్రకారం ఏవిధంగా ఉన్నాయో పరిశీలించి వాటి లోపాలను తెలుసుకొని సవరణ చేయడానికి మన ఏం చేయాలో ఈ శిక్షణ ద్వారా నేర్పించామన్నారు. గృహ సందర్శన చేసి తల్లులకు అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవే క్షకురాలు రాములమ్మ, ఆదిలక్ష్మి, సుశీల, శ్రీలక్ష్మి 46 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుల వృత్తుల దారులకు పనిముట్లు అందజేస్తాం

## కమిషనర్ నాగేంద్ర కుమార్



కొవ్వూరు అస్త్రం ప్రతినిధి : రాష్ట్రంలోని బీసీ వర్గానికి చెందిన చేతి వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆదరణ పేజ్ 3 పథకం ద్వారా ఉపాధి పనిముట్లను అందించడం జరుగుతుందని కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ టి నాగేంద్ర కుమార్ తెలిపారు. మంగళవారం కొవ్వూరు పట్టణంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులకు ఆదరణ పేస్ 3 దరఖాస్తు ను అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ కులవృత్తులు చేసుకుంటూ జీవనం గడుపుతున్న చేతి వృత్తిదారులకు మారుతున్న కాలానికి అనుగుణంగా అవసరమైన పనిముట్లను అందించడంలో భాగంగా కులవృత్తిదారులకు అవసరమైన పనిముట్లను వాటి విలువలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించేందుకు కులవృత్తుదారులతో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టి వివరాలు తెలిపే దరఖాస్తును అందించడం జరిగిందని అన్నారు. వారికి అవసరమైన పనిముట్లు వాటి విలువలను తెలియజేస్తూ నివేదిక అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని కొవ్వూరు పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మేడూరి వీర్రాజు, గౌరవ అధ్యక్షులు కోడూరి రాము, ప్రధాన కార్యదర్శి పట్నాల శ్రీనివాస్, చింతలపూడి ప్రసాద్, పట్నాల వీరన్న, వేములూరి సూరిబాబు, నమ్మాల రమణ, అలజంగి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
# అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం 26-3-2025






# సమస్యల సాధనకై కోకో రైతులు ధర్నా

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి : కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో కోకో రైతుల ధర్నా నిర్వహించారు.కంపెనీలు కోకో గింజలు కొనుగోలు చేయకపోవడం అన్యాయంమని, సిండికేట్ గా మారి కోకో రైతులను కంపెనీలు నిలువునా మోసగిస్తున్నాయని,రైతుల వద్ద ఉన్న కోకో గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు.కోకో గింజల కొనుగోళ్ళను కంపెనీలు నిలిపివేయడం వలన కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కోకో కాయలు, కోకో గింజలతో నిరసన వ్యక్తం చేశారు. రైతులు వద్ద ఉన్న కోకో గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలంటూ కోకో రైతులు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. గత నెల రోజులుగా కోకో రైతులు కోకో గింజలు కొనుగోలు,ధర సమస్యలపై రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా పట్టించుకోకపోవడం అన్యాయమని విమర్శించారు .ఈ సమస్యలపై అధికారులు, ప్రభుత్వం కంపెనీలతో మాట్లాడినా కోకో గింజలు కొనుగోలు కంపెనీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు.అన్ సీజన్ కోకో గింజలు కొనుగోలు చేయకపోవడం తగదన్నారు. కోకో తోటలు కౌలుకు తీసుకున్న కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో గింజలకు ధర ఇవ్వడం లేదన్నారు. నష్టపోయి అప్పులు పాలవుతున్న కోకో రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తగిన పరిష్కారం చూపకుండా మరింత ఆలస్యం చేస్తే కోకో రైతులు మరింతగా నష్టపోతారని చెప్పారు. కంపెనీలు రైతులను భయపెట్టి రోజురోజుకీ ధర తగ్గించి వేస్తున్నాయన్నారు. కిలో కోకో గింజలకు గత నెల రోజుల క్రితం రూ.650 ఉంటే ఆధరను రూ 550,ఆపై రూ. 500 తగ్గించి వేస్తూ రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.అన్ సీజన్ గింజలను రూ. 200 నుండి రూ. 240 కే కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. కోకో గింజలను పచ్చళ్ళు పట్టుకోండి అంటూ కొన్ని కంపెనీల ప్రతినిధులు హేళన చేస్తూ రైతులను అవమానించడం దుర్మార్గమన్నారు. రైతులు ఎంతో కష్టపడి కోకో గింజలను ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు.కిలో కోకో గింజలకు రూ.900 ధర కల్పించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వమే రంగంలోకి దిగి కోకో రైతుల వద్ద ఉన్న కోకో గింజలను వెంటనే కొనుగోలు చేయాలని, ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. విదేశీ కోకో గింజలు దిగుమతులు నిలుపుదల చేయాలన్నారు. కోకో గింజలకు కనీస మద్దతు ధర ప్రకటించాలన్నారు.ఉద్యాన శాఖ నుండి రావాల్సిన సబ్సిడీ బకాయిలు అందించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం నాయకులు ఉప్పల కాశీ, నాయుడు లక్ష్మణరావు మాట్లాడుతూ కోకో రైతులను ప్రభుత్వం విధాల ఆదుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నాయకులు ఉండవల్లి కృష్ణారావు, జిల్లా కన్వీనర్ గారపాటి వెంకట సుబ్బారావు, జిల్లా నాయకులు కంకటాల బుద్ధుడు, సుభాష్ చంద్రబోస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. సుందర బాబు మాట్లాడుతూ కోకో రైతుల ధర్నాకు సంఘీభావం ప్రకటించారు. ధర్నా అనంతరం కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత కు కోకో రైతులు తమ డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోకో రైతుల సంఘం నాయకులు ఆలపాటి శ్రీధర్, సంగీత నాగరాజు, ఆకుల మోహనరావు, బిక్కిన కృష్ణ, జి.శ్రీమన్నారాయణ, ఎం వి వి సత్యనారాయణ, మాట్లాడారు. కొవ్వూరు, చాగల్లు, దేవరపల్లి,నిడదవోలు, గోపాలపురం, నల్లజర్ల మండలాల నుండి వివిధ మండలాల వచ్చిన కోకో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సాంకేతిక లోపం ఆధార్ అప్డేట్ అంతరాయం

### ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన

ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి: కించాయి పుట్టు గ్రామ సచివాలయంలో ఆధార్ అప్డేట్ చెయ్యాలనీ ఈ కె వైసీ కిట్లు మరమత్తులు కావటం తో సర్వర్ సక్రమంగా పనిచేయటం లేదని పలు గ్రామ పంచాయతీల్లో ఉన్న పిల్లలు తల్లి తండ్రులు కలిసి మంచంగిపుట్ మండలంలో ఉన్న జడ్పీ గెస్ట్ హౌస్ లో తాత్కాల్సిందిగా నడుపుతున్న సచివాలయం వద్ద ఆందోళన చేపడుతూ నిరసన చేపట్టారు. ఈ సందర్బంగా ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను కించాయి పుట్టు క్లస్టర్ పీసా ఉపాధ్యశుడు చిట్టపులి విశ్వనాథం పదాల్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అయింది నేటికీ ప్రభుత్వ పథకాలు అమలు చేయటంలో విఫలమైందన్నారు ఆధార్ పునరుద్ధరణ చేయకపోతే మీకు ప్రభుత్వ పథకాలు వర్తించవని రేషన్ కార్డు ల్లో బియ్యం రావని రేషన్ డీలర్లు, ఎం. డి. యూ లు సెల్సుమెన్లు చెప్పటం తో చాలా ఆందోళనా చెందుతూ సచివాలయం వద్ద ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి ఉన్న నెట్ సిగ్నల్ లేక తీవ్ర ఇబ్బందులు,గురవుతున్నారని తక్షణమే ప్రభుత్వము స్పందించి ఈ కేవైసీ కిట్లు పంపిని చేసి అందరికీ ఆధార్ అప్పుడేట్ చెయ్యాలనీ డిమాండ్ చేశారు. సాంకేతిక లోపం కారణాల ఆధార్ అప్డేట్ అంతరాయం..ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన...పత్రికా ప్రకటన..తేదీ.25.3.2025 మంగళవారం.మీడియా మిత్రులకు నమస్తే కించాఈపుట్ గ్రామ సచివాలయంలో ఆధార్ అప్డేట్ చెయ్యాలనీ ఈ కె వైస్ కిట్లు మరమత్తులు కావటం తో సర్వర్ సక్రమంగా పనిచేయటం లేదని పలు గ్రామ పంచాయతీల్లో ఉన్న పిల్లలు తల్లి తండ్రులు కలిసి మంచంగిపుట్ మండలంలో ఉన్న జడ్పీ గెస్ట్ హౌస్,తత్కలికంగ నడుపుతున్న సచివాలయం వద్ద ఆందోళన చేపడుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు %ఎ.ఎ%. శ్రీను కించాయి పుట్టు క్లస్టర్ పీసా ఉపాధ్యశుడు చిట్టపులి విశ్వనాథం పదాల్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అయింది నేటికీ ప్రభుత్వ పథకాలు అమలు చేయటంలో ఆధార్ పునరుద్దర పోతే మీకు ప్రభుత్వ పథకాలు వర్తించదని రేషన్ కార్డు ల్లో బియ్యం రాదని రేషన్ డీలర్లు, ఎం. డి. యూ లు సెల్సుమెన్లు చెప్పటం తో చాలా ఆందోళనా చెందుతూ సచివాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు నెట్ సిగ్నల్ లేక తీవ్రంగా ఇబ్బందులు,గురియుతున్నారని తక్షణమే కూటమి ప్రభుత్వము అనుకూలంగా స్పందించి %వఱఎఎష% కిట్లు పంపిన్ని చేసి అందరికీ ఆధార్ అప్పుడేట్ చెయ్యాలనీ డిమాండ్ చేశారు.

## అందరికీ భూ పట్టా

**85 మంది లబ్ధి దారులకు త్వరలోనే పట్టా అందజేస్తాము**

**రిసర్వే డిటిఆర్ గ్రామ సభలో ధారేల సర్పంచ్ పాండు రంగ స్వామీ**





ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి: అల్లూరి సీతారామరామరాజు జిల్లా ముంచింగి పుట్ మండలం ధారేల గ్రామా పంచాయితీ కుమ్మరి పుట్ గ్రామంలో జరిగిన రిసర్వె డిటీఆర్ గ్రామ సభ లో సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామీ మాట్లాడుతు కుమ్మారిపుట్ గ్రామం లో మంగళవారం రిసర్వే గ్రామ సభ నిర్వహించడం జరిగిందనీ ఈ గ్రామ సభ ముఖ్య ఉద్దేశం గతంలో జరిగిన రి సర్వే కి సంబదించి ఆధార్ కార్డు నంబర్, ఇంటి పేరు, ఫోన్ నంబర్ ఇవాన్ని చేర్పులు మార్పులు చేసుకోవచ్చని అందులో భాగంగా జరిగిన గ్రామ సభ లో ఫోన్ నంబర్ కరెక్షన్ 18 మంది కి, పేరు మార్పు ఒకరికి ఇంటిపేర్పు మార్పు ఒకరికి గుర్తించడం జరిగిందని త్వరలోనే వీరికి కరక్షన్ చేసి కొత్త పట్టాలు అందిస్తామని ,ఈ కొత్త ప్రభుత్వం లో పంచాయితి ప్రజలందరికి పట్టాలు అందజేస్తమని అయన ఈ సందర్బంగా తెలియా జేశారు ఈ కార్య క్రమంలో లో రిసార్వే డిటి చిట్టాపులి భూపతి పదాల్, మండల సర్వేయర్ , విఆర్వో శ్రీనువస్ పదాల్, సర్వేయర్ కరుణ కుమారి , గ్రామ ప్రజలు లబ్ధి ధార్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం

## ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు






అనకాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు అన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ అనకాపల్లి జిల్లా సర్వసభ్య సమావేశం మంగళవారం పట్టణంలోని తాటికొండ నూకయ్య శెట్టి మెమోరియల్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత అత్యంత కీలకమైనదన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. జర్నలిస్టులకు వైద్యం, బీమా సదుపాయాల విషయంలో ప్రభుత్వాలు అలసత్వం చూపడం తగదన్నారు. అలాగే , జర్నలిస్టులకు చిరకాల కలగా ఉన్న సొంతింటిని ఈ ప్రభుత్వమైనా సాకారం చేసే దిశగా చర్యలుతీసుకోవాలన్నారు. ఫెడరేషన్ అవిరాళ కృషి వల్లే గత ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం జీవో ఇచ్చిందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని పునరుద్ఘాటించారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు/ఇళ్ల కోసం ప్రత్యేక కార్యాచరణతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు కొండబాబు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ఫెడరేషన్ పనిచేస్తోందన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను త్వరలోనే కూటమి పెద్దల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇప్పటికే పలుమార్లు పలువురు ప్రభుత్వ పెద్దలకు విజ్ఞాపనల రూపంలో అందజే శామన్నారు. త్వరలోనే ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దలను కలుస్తామని చెప్పారు. ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు పి.నారాయణ మాట్లాడుతూ, జర్నలిస్టులకు అండగా నిలిచే సంఘం ఏపీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని చెప్పారు. విశాఖ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, మన్యం పార్వతీపురం జిల్లా కన్వీనర్ ధవళేశ్వరపు రవికుమార్ మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై నిబద్ధతతో పోరాడుతున్న సంఘం ఫెడరేషన్ మాత్రమేనని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం రెండు దశాబ్దాలుగా కృషిచేస్తోందన్నారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులపై జరిగిన దాడుల ఘటనల్లో బాధితులకు అండగా ఫెడరేషన్ ఉద్యమించిన తీరే ఇందుకు తార్కాణ మన్నారు. అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఈశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్, విశాఖ జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసరావు, డిప్యూటీ సెక్రటరీఎ.సాంబశివరావు, ఉపాధ్యక్షులు ఆనంద్, సంయుక్త కార్యదర్శి జి.రాంబాబు, బ్రాడ్ కాస్టింగ్ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వరరావు,మదన్, స్మాల్ పేపర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్, అనకాపల్లి జిల్లాకు చెందిన ఫెడరేషన్ సభ్యులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం అనకాపల్లి జిల్లా ఫెడరేషన్, బ్రాడ్ కాస్టింగ్ అసోసియేషన్ కార్యవర్గాల ఎన్నిక నిర్వహించారు.

## ఏబీడబ్ల్యూజేఎఫ్ అనకాపల్లి జిల్లా జాయింట్ సెక్రటరీగా జగదీష్ బాబ



చోడవరం అస్త్రం ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా సర్వ సభ్య సమావేశం మంగళవారం రోటరీ క్లబ్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ను జాతీయ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు ఆధ్వర్యంలోప్రకటించగాచోడవరం హెచ్ఎంటీవీ రిపోర్టర్ వంటాకు. జగదీష్ బాబు ను అనకాపల్లి జిల్లా జాయింట్ సెక్రటరీ గా ఎన్నుకోవడం తో చోడవరం ప్రెస్ క్లబ్ నుండి పలువురు జర్నలిస్ట్ లు తమ అభినందనలు తెలియజేసారు.